చరిత్రలో నిలిచేలా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: అంబేడ్కర్ ఆలోచన విధానాలతో, స్ఫూర్తితో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు, నిమ్న జాతులందరికీ సంక్షేమ ఫలాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందచేస్తున్నారని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో బుధవారం ఈనెల 19న విజయవాడలో జరిగే అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం కోరుతూ నియోజకవర్గ స్థాయి సమావేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ దేశ చరిత్రలో నిలిచేలా డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. గొప్ప దార్శనీకుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహం, స్మృతి వనాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయడాన్ని కొనియాడారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ, స్మృతివనం ప్రారంభం కార్యక్రమాలు జరుగుతాయని, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పలువురు వక్తలు పాల్గొంటారని చెప్పారు. చంద్రబాబు పాలనలో దళిత, బడుగు బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. నేడు అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని చంద్రబాబు వ్యాపార సంస్థలకు, బడా బాబులకు అప్పనంగా అప్పజెప్పే కుట్ర చేశారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాల ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రతి 40 మందికి ఒక బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

బూత్ కమిటీలు పూర్తి స్థాయిలో ఏర్పాటు కావాలి

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 135 పంచాయతీల్లో, మున్సిపాలిటీలో బూత్ కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన ఆరు మండలాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వార్డు, గ్రామ, మండలాల్లో బూత్ కమిటీల నియామకాలు నాల్గు రోజుల్లో ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, నాయకులు తీసుకోవాలన్నారు. బూత్ కమిటీలు బలంగా ఉంటేనే ఎన్నికల నిర్వహణకు సమర్థవంతంగా ఎదుర్కొంటామని చెప్పారు. బూత్ కమిటీల తయారీలో పార్టీ నేతలంతా సమన్వయంగా వ్యవహరించాలని కోరారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు పగడ్బందీ ప్రణాళికతో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 26న అన్ని మండలాల్లోని పార్టీ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, మూడమంచు వెంకటేశ్వర్లు, వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ ఒకేరెడ్డి, పెన్నా వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, జి.బొర్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలానీ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, సీహెచ్ కిషోర్, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, సర్పంచ్‌లు, ఇతర నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

గుడ్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విజయవాడ స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 206 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బడుగు, బలహీన వర్గాల ప్రజలు, దళితులు తరలి రావాలని ఎంపీపీ పులి రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ విగ్రహాన్ని 19వ తేదీన ఆవిష్కరించే కార్యక్రమానికి అంబేడ్కర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విజయవాడకు మూడు బస్సులు

లింగసముద్రం: విజయవాడలో ఈ నెల 19న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 206 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి మూడు బస్సులు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ శేషుబాబు చెప్పారు. లింగసముద్రం నుంచి ఒకటి, పెంట్రాల నుంచి ఒకటి, పెదపవని నుంచి ఒక బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 19వ తేదీ ఉదయం 6 గంటలకు ఈ మూడు గ్రామాల నుంచి బస్సులు బయలుదేరుతాయన్నారు. ఆసక్తి ఉన్నవారు బస్సుల్లో విజయవాడకు తరలివెళ్లాలని ఎంపీడీఓ కోరారు.

కందుకూరు: విజయవాడలో ఈనెల 19వ తేదీన గనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర బిఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కందుకూరు ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని వైఎస్సార్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి 30 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారని, సామాజిక న్యాయ సంకల్ప సభకు వచ్చే వారు తమ పరిధిలోని సచివాలయాల్లో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. 19వ తేదీ ఉదయం 8గంటల కల్లా బస్సులు బయలుదేరుతాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సామాజికవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, ఉలవపాడు, మండల అధ్యక్షుడు నున్నం పోతురాజు, జెసియస్ కోఆర్డినేటర్లు ముప్పవరపు కిశోర్, ధనకోటి, అనుమోలు వెంకటేశ్వర్లు, గుడ్లూరు జెడ్పీటీసీ బాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నగళ్ల నారయ్య, బికారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19వ తేదీన విజయవాడలోని స్వరాజ్‌మైదానంలో ఏర్పాటు చేసిన 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తుందని, ఈ సందర్భంగా జరిగే సామాజిక సమతా సంకల్ప సభకు కందుకూరు ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ సూచించారు. స్థానిక కార్యాలయంలో బుధవారం నాయకులతో ఆయన సన్నాహ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ జరుగుతుందన్నారు. మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్‌లు కార్తీక్, రమేష్‌బాబు, జెసియస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, ఏఎడీ మాజీ అధ్యక్షుడు గేరా చిరంజీవి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి షేక్ మహబూబ్‌భాషా, ఎస్సీ సెల్ కార్యదర్శి నాగభూషణం, సచివాలయ కన్వీనర్లు షేక్ రహీం, అడ్మిన్ సెక్రటరీలు రాంబాబు, అమరేశ్వరరెడ్డి, సుబ్బారావు, జ్యోతి, యస్ శ్రీను, భాగ్యలక్ష్మీ, వంశీ, నవీన్, చేవూరి సేరేంద్ర, మోబీనా, పావని, శ్రీహరి, ప్రవీణ్, కిశోర్, హరి తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరులో జగనన్న టీషర్టు ఆవిష్కరిస్తున్న పుట్టా వెంకట్రావు, తుల్లిబిల్లి అశోక్‌బాబు

అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి తరలిరావాలి

టంగుటూరు: విజయవాడలో ఈ నెల 19న తేదీన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి వేలాదిగా తరలిరావాలని దళిత ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్‌బాబు పిలుపునిచ్చారు. స్థానిక బొమ్మల సెంటర్లో థ్యాంక్యూ సీఎం జగన్ అనే నినాదంతో టీషర్టులను ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుట్టా వెంకట్రావు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశించిన సామాజిక సాధికారతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసి చూపారని కొనియాడారు. మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో విజయవాడ బయలుదేరుతున్నట్లు అశోక్‌బాబు తెలిపారు. విజయవాడకు కుల, మతాలకు అతీతంగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, తుల్లిబిల్లి క్రాంతికుమార్, పందింటి అశోక్, రాజేష్, వెంకట్రావు, శ్రీధర్, ప్రదీప్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ సమావేశం

కనిగిరి రూరల్: మున్సిపాలిటీ స్థాయి వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధుల, నాయకుల, కార్యకర్తల సమావేశం గురువారం స్థానిక వైఎస్సార్ భవన్‌లో జరగుతుందని పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ రంగనాయకులరెడ్డి బుధవారం తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొంటారని తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి కౌన్సిలర్లు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు. బూత్ కమిటీల ఏర్పాటు, తదితర అంశాలపై సమావేశంలో చర్చిస్తామని పేర్కొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



ఆలయ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీతో పాటు శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి ఆలయ క్యాలెండర్లను బుధవారం అయ్యలూరివారిపల్లెలో వైఎస్సార్ సీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతీరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

హనుమంతునిపాడు నేటి నుంచి పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు, ఎంపీటీసీ సభ్యులకు రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఒక ప్రకటల్లో తెలిపారు. శిక్షణకు తప్పకుండా హాజరు కావాలన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



క్రీడకారులతో సర్పంచ్ సతీష్, ఎంపీడీవో

వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామంలోని మోడల్ స్కూల్ మైదానంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు. మండలంలోని 15 సచివాలయాలు నుంచి 16 క్రికెట్ టీమ్‌లు పాల్గొన్నాయన్నారు. బుధవారం ఆడిన నాలుగు టీమ్‌లలో పోలినేనిపాలెం, పోలినేనిచెరువు టీమ్‌లు విజయం సాధించినట్లు చెప్పారు. సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, గ్రామీణ క్రీడాకారులను ఉన్నత స్థాయి తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున్‌రావు, పీఈడీలు ఐజాక్, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, సునీత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు రూపొందించండి

జరుగుమల్లి: పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలని ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులు, సర్పంచులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధిని సుస్థిరంగా కొనసాగించడానికి 17 లక్ష్యాలు, 9 అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ ఎం.అంజలీదేవి, పరిపాలనాధికారి పి.రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, పీఆర్ ఏఈ కోటా శ్రీహరి, సర్పంచులు, ఎంపీటీసీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

సీఎస్‌పురం (పామూరు): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడటంతో పాటు, మండలాన్ని అభివృద్ధిలో కనిగిరి నియోజకవర్గంలో ప్రథమస్థానంలో నిలిపేందుకు అధికారులు, సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశహాలులో బుధవారం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగనగుంట పాఠశాల నాడునేడులో చేర్చి బాగుచేయించాలని ఎంపీటీసీ తిరుపతయ్య సమావేశం దృష్టికి తేగా ఎంపీపీ మాట్లాడుతూ నాడు–నేడులో చేర్చాలని ఎంఈవో ప్రసాదరావుకు చెప్పగా పాఠశాలను 3వ విడత నాడునేడుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉన్నాయని బోయమడుగుల ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, చెర్లోపల్లి ఎంపీటీసీ వెంగయ్యలు, రేగులచలక ఎంపీటీసీ జాజుల తిరిపాలు, పెదగోగులపల్లి ఎంపీటీసీ తిరుపతయ్య సమావేశం దృష్టికితేగా దీనిపై ఏఈ మోహన్‌రెడ్డి వివరణ తీసుకున్న ఎంపీపీ అన్ని గ్రామాల్లో శిథిలమైన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడంతో పాటు నూతన లైన్‌లను ఏర్పాటు చేయిస్తామన్నారు. మండలంలోని నాగులవరం ఎస్సీకాలనీలో నీటి సమస్య పరిష్కరించాలని ఆర్‌కే.పల్లి ఎంపీటీసీ పాతర లలితమ్మ, సీఎస్‌పురం పాముల కాలనీ ప్రాంతాల్లో నీటి వసతి సరిగా లేదని, ఇక్కట్లు పడుతున్నామని స్థానిక ప్రజాప్రతినిదులు సమావేశం దృష్టికితేగా తక్షణం పైప్‌లైన్ మరమ్మత్తులు చేయించి నాగులవరం, సీఎస్‌పురం పాముల కాలనీల్లో నీటి ఇబ్బందులు తొలగించాలని ఎంపీపీ వెంకటేశ్వర్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌ను ఆదేశించారు. ఈవోఆర్డీ సుందరరామయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలకపాత్ర పోషించాలని సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిదుల దృష్టికి తేవాలన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికితేవాలన్నారు. అదేవిధంగా సమావేశానికి హాజరుకాని వివిధ శాఖల అధికారులపై ఉన్నతాదికారులకు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవోకు సూచించారు. వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, కోఆప్షన్ పఠాన్ మహబు, ఎంపీడీవో సీహెచ్ రామచంద్రరావు, ఎంఈవో ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, ఈవోపీఆర్‌డీ కే.సుందరరామయ్య, ఏవో రాధ , డాక్టర్ మురళి, ఏపీఎం విద్యాసాగర్, పశువైద్యాధికారి డాక్టర్ మునీర్, ఉద్యానవన శాఖాధికారి కుసుమ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృపావరం, హెచ్‌ఓ కె.కుసుమ, బొట్లా చిరంజీవి, ఖాదర్‌బీబుజ్జి, మర్రి రామయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వెలిగండ్ల: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. మండలంలోని మరపగుంట్ల సచివాలయ పరిధిలో నాగిరెడ్డిపల్లిలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఎంపీడీఓ తాతపుడి సుకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. సందర్భంగా ఆయన గ్రామస్తులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహణ కల్పించారు. డిజిటల్ స్క్రీన్ ద్వారా పథకాలను వివరించారు. రైతులు పంటలకు మందులు ఎలా పిచికారీ చేయాలో అవగాహన కల్పించారు. వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కమల, స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ అన్నపురెడ్డి, కృష్ణయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



డిజిటల్ స్క్రీన్ ద్వారా పథకాలను వివరిస్తున్న ఎంపీడీఓ సుకుమార్

గాలిపటాలు పంపిణీ



చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేస్తున్న వనితా క్లబ్ సభ్యులు

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మండల వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గాలిపటాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనితా క్లబ్ నూతన అధ్యక్షురాలు యేల్చూరి భవాని మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, పేద ప్రజలకు ఆర్థిక సహకారం అందిస్తామని వివరించారు. చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. క్లబ్ సెక్రటరీ కొత్తమాసు ఉదయలక్ష్మి, శ్రీరాం సుశీలదేవి పాల్గొన్నారు.

లింగసముద్రం తహసీల్దార్‌గా సీతారత్నం

లింగసముద్రం: లింగసముద్రం తహసీల్దార్‌గా పి.సీతారత్నంను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల కలెక్టరేట్ కార్యాలయంలో ల్యాండ్-1 సెక్షన్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సీతారత్నంను బదిలీల్లో భాగంగా లింగసముద్రం తహసీల్దార్‌గా నియమించారు. త్వరలోఆయన విధుల్లో చేరనున్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని అయ్యలూరివారిపల్లె పంచాయతీలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనావెంకటరెడ్డి రూ..41 లక్షలతో చేపట్టనున్న రెండు పనులకు భూమిపూజ చేశారు. ఓహెచ్‌ఆర్ స్థల దాతు బోయళ్ల తిరుపతిరెడ్డి, యం.తిరుమలయ్య, పాలుగుళ్ల వెంకటరెడ్డి, భూమిరెడ్డి రామిరెడ్డి, ముత్యాల రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు. కాగా ఓవర్‌హెడ్ ట్యాంకు స్థల దాతలు పెద్దిరెడ్డి లక్ష్మీనారాయణ, తిరుపతమ్మలకు అభినందనలు తెలిపారు.

19 నుంచి కులగణన సర్వే

లింగసముద్రం: మండలంలో కులగణన సర్వే ఈ నెల 19 నుంచి నిర్వహిస్తారని ఎంపీడీఓ శేషుబాబు బుధవారం చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కులగణన సర్వే నిర్వహిస్తారని, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు గ్రామాల్లోని ప్రతి ఇంటి వద్దకు చేరుకుని ఈకేవైసీ చేస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని వారికి సహకరించాలని కోరారు.

హనుమంతునిపాడు: ఈ నెల 19 నుంచి 28 వరకు 14 గ్రామ సచివాలయ పరిధిలో కుల గణన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె. లలిత బుధవారం ఒక ప్రకటల్లో తెలిపారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి కుల గణన సర్వే నిర్వహిస్తారన్నారు. సర్వే సిబ్బంది మీ ఇళ్లకు వచ్చినప్పుడు, మీ కుటుంబాలకు సంబంధించిన అన్ని వివరాలు తెలియజేసి సహకరించాలని కోరారు.

ఉద్యానవన పంటలపై అవగాహన కల్పించాలి

గుడ్లూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని ఏపీఓ అబ్దుల్లా అన్నారు. స్థానిక ఎన్ఆర్‌ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్‌లకు ఏపీఓ బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో త్వరలో ఉపాధి హామీ పనుల ప్రారంభమవుతాయన్నారు. టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డు అసిస్టెంట్లు, మేట్ల సహకారంతో ప్రణాళికాబద్ధంగా పనులు చేయించాలన్నారు. సమీక్షలో ఈసీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



ఘనంగా సంక్రాంతి సంబరాలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



వేడుకల్లో పాల్గొన్న మహిళలకు సన్మానం

కందుకూరు: కృష్ణ బలిజ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని 14వ వార్డు కొత్తపాలెంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కృష్ణ బలిజ సంఘం అధ్యక్షుడు చెన్నమశెట్టి పెంచలయ్య, కార్యదర్శి పాశం నరసింహారావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు కందుకూరు కృష్ణ బలిజ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారన్నారు. జిల్లాలో కృష్ణ బలిజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. కందుకూరు ప్రాంతంలో కృష్ణ బలిజలు గుర్తింపు సాధించారని, ఇక్కడి నాయకత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని అభినందించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ప్రముఖ డాక్టర్ ధర్మతేజ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. సంఘం నెల్లూరు జిల్లా యువజన విభాగం ఇన్‌చార్జ్ యర్రంశెట్టి ఆనందమోహన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రెడ్డి హాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లిఖార్జున, సంఘం రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ, కృష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాశం కుమారి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దుర్గా హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు పసుపులేటి రమణయ్య, నాయుడు హరిప్రసాద్, శ్రీహరి, సమరం, జిల్లా కోశాధికారి రమణయ్య, కావలి పట్టణ అధ్యక్షుడు కావేటి చినకోటయ్య, ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి గోపాల్, నాయకులు పాశం కొండయ్య, నరేష్, యర్రంశెట్టి కోదండరామయ్య, పసుపులేటి పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.